


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 21, మార్చి 2026 పేజీలు:4


# ప్రతీ ఇంటికీ ఇందిరమ్మ బీమా

**తెలంగాణ మొత్తం బడ్జెట్ రూ.3,24,234 కోట్లు**



- రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం
- రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమాథ
- కుటుంబ పెద్ద ఏ కారణంతో మరణించినా పరిహారం
- జూన్ 2వ తేదీ నుంచే అమల్లోకి..
- బడ్జెట్లో 9 కొత్త పథకాలను ప్రకటించిన సర్కార్
- అసెంబ్లీలో 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

***ప్రజల ప్రయోజనాలే పరమావధిగా,*** *రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యమంటూ రూ.3 లక్షల 24వేల 234 కోట్లతో పద్దును ప్రతిపాదించింది. ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, వారి కలలు సాకారం చేసేలా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ప్రగతి పథం వైపు పయనిస్తున్నట్లు తెలిపింది. మొత్తం రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర పద్దు ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం-రూ.47,267 కోట్లుగా వెల్లడించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం తదితర వివరాలను వెల్లడించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో పాలనసాగిస్తున్నట్లుగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.*

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 20:** రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మూడో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అడుగడుగునా ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నా.. ప్రీ ప్రైమరీ విద్యార్థుల నుంచి వృద్ధుల వరకూ ప్రతి ఒక్కరిపైనా వరాలు కురిపించింది. ఆదాయం పెంచుకుంటూనే అభివృద్ధికి బాటలు పరుస్తున్నామని సంకల్పం చెప్పుకొంది. ఈ మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసన సభలో, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలిలో శుక్రవారం ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు పాత, కొత్త పథకాలన్నింటికీ కలిపి ఈసారి ఏకంగా రూ.1,45,591 కోట్లను కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటికి కేవలం రూ.1,04,329 కోట్లను మాత్రమే కేటాయించగా.. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.41,262 కోట్లను అదనంగా కేటాయించడం విశేషం. బడ్జెట్లో సాగు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ రెండు రంగాలకే మొత్తం బడ్జెట్లో 26.66 శాతం నిధులు కేటాయించారు. ఇందులో వ్యవసాయం, సహకారం, పశు సంవర్ధక, మత్స్య, సాగు నీటిపారుదల వంటి రైతు సంబంధిత శాఖలకు 14.59 శాతం నిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా, శిశు సంక్షేమానికి 12.07 శాతం నిధులు కేటాయించడం విశేషం! రైతు సంబంధిత శాఖలకు రూ.47,323 కోట్లు కోటాయించారు. కానీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో ఈ శాఖలకు కేటాయించిన రూ.49,486 కోట్లతో పోలిస్తే.. రూ.2,163 కోట్లు తక్కువ. ఇక, సంక్షేమ శాఖలకు ఈసారి రూ.39,144 కోట్లను కేటాయించారు. 2025-26లో ఈ శాఖలకు కేటాయించిన రూ.36,941 కోట్ల కంటే.. ప్రస్తుత కేటాయింపులు రూ.2,203 కోట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇంటి పెద్ద దుర్మరణం పాలైతే.. ఆ కుటుంబం చిన్నభిన్నమవుతుంది! ఆర్థిక భరోసా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! తెలంగాణలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది.

## బడ్జెట్ కేటాయింపులు ఇలా

రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్
మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
మొత్తం రెవెన్యూ ఆదాయం - రూ.2,41,263 కోట్లు
రాష్ట్ర పన్ను ఆదాయం - రూ.1,48,185 కోట్లు
పన్నేతర ఆదాయం - రూ.35,730 కోట్లు
గ్రాంట్లు - రూ.24,166 కోట్లు
మొత్తం మూలధన ఆదాయం - రూ.82,870 కోట్లు
బహిరంగ మార్కెట్ రుణాలు - రూ.73,383 కోట్లు
కేంద్ర ప్రభుత్వ రుణాలు - రూ.5,500 కోట్లు
ఇతర రుణాలు - రూ.వెయ్యి కోట్లు
లోన్లు, అడ్వాన్సులు - రూ.1,486 కోట్లు
రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు
మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు
రుణాలపై వడ్డీ చెల్లింపులు - రూ.21,304 కోట్లు
రాష్ట్ర తలసరి ఆదాయం - రూ.4,18,931

## శాఖల వారీగా కేటాయింపులు ఇలా :

విద్యాశాఖ - రూ. 26,674 కోట్లు
వైద్యశాఖ - రూ. 13,679 కోట్లు
వ్యవసాయశాఖ - రూ.23,179 కోట్లు
విద్యుత్ శాఖ - రూ. 21,285 కోట్లు
పౌరసరఫరాలశాఖ - రూ.7,366 కోట్లు
పశుసంవర్ధకశాఖ - రూ.1,529 కోట్లు
కార్మికశాఖ - రూ.998 కోట్లు
మహిళ, శిశు సంక్షేమశాఖ - రూ. 3,143 కోట్లు
పర్యాటక రంగం - రూ.1,224 కోట్లు
ఎస్సీ సంక్షేమం – రూ.11,784 కోట్లు
ఎస్టీ సంక్షేమం – రూ.7,934 కోట్లు
బీసీ సంక్షేమం – రూ.12,511 కోట్లు
మైనార్టీ సంక్షేమం – రూ.3,769 కోట్లు
రాజీవ్ యువవికాసం - రూ.6 వేల కోట్లు
గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు
ఐటీ శాఖ – రూ.875 కోట్లు
పరిశ్రమలు - రూ.3,490 కోట్లు
పంచాయతీరాజ్ - రూ.33,688 కోట్లు
నీటిపారుదల శాఖ – రూ. 22,615 కోట్లు
రవాణా , ఆర్ అండ్ బీ - రూ.12,789 కోట్లు
న్యాయ శాఖ – రూ.2,367 కోట్లు
పురపాలకశాఖ – రూ.17,907 కోట్లు
హోంశాఖ – రూ.11,907 కోట్లు
గోదావరి పుష్కరాలు - రూ.500 కోట్లు







## మునిసిపల్ అధికారుల పన్నుల వసూళ్లు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం మునిసిపల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను, లైసెన్స్ ఫీజు, నీటి పన్ను వసూలు చేశారు. అలాగే మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్ తో పాటు కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈఈ, వార్డు ఆఫీసర్స్, మునిసిపల్ సిబ్బంది కలిసి డంపింగ్ యార్డ్, కంపోస్ట్ యూనిట్ ను పరిశీలించి 2026-27 సంవత్సరం బడ్జెట్ పై చర్చించారు.

## ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్

-ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీలో 3,24,234 కోట్ల బడ్జెట్ ను వివిధ శాఖలకు కేటాయించారని తెలిపారు. మూలధన వ్యయం 47,267 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం 2,34,406 కోట్లు అని వివరించారు. అలాగే ఎస్సీ కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు 1500 కోట్లు కేటాయించి తమ నిబద్ధతను రాష్ట్ర ప్రభుత్వం చాటుకున్నదని తెలిపారు.

# హెచ్ఎంటి నగర్ చెరువుకు శ్రీకారం



### ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నాచారం,మార్చి 20 (నేటి ఫోకస్ న్యూస్)

ఉప్పల్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉప్పల్ నల్లచెరువు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందని, ఆ పనులు పూర్తయిన వెంటనే చెరువులోని నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసే చర్యలు చేపడతామని అధికారులు మాజీ కార్పొరేటర్‌కు తెలియజేశారు. ఇచ్చిన హామీ మేరకు పనులు ప్రారంభమైనందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున గౌడ్, విఠల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, మారయ్య, మక్తల శేఖర్ గౌడ్, సంఘం యాదగిరి, చంద్రశేఖర్, సుగుణాకర్ రావు, జయరాజ్, వాసు, ఈశ్వర్, నరసింహ, రాజేష్ గౌడ్, వెంకటరెడ్డి, వీరాంజనేయులు, రోహిత్, జహీర్, కిరణ్, స్వామి, ఫారూఖ్, ముదసిర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో ఘనంగా 'ఈద్ తోఫా' పంపిణీ



**పేద ముస్లిం కుటుంబాలకు సర్కారు కానుక!**

**ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి**

**మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి**

రాయపర్తి, మార్చి 20: నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందజేస్తున్న 'ఈద్ తోఫా' కిట్లను శుక్రవారం మండల కేంద్రంలోని 'మస్జిద్ ఏ నూర్' వద్ద అధికారులతో కలిసి ఆయన పంపిణీ చేశారు.

?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నిరుపేద ముస్లిం కుటుంబాలు కూడా పండుగను సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చొరవ తీసుకుందని తెలిపారు. ఈ తోఫా పంపిణీ కార్యక్రమం ముస్లిం మైనారిటీల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న ప్రేమకు మరియు నిబద్ధతకు నిదర్శనమని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొని లబ్ధిదారులకు కిట్లను అందజేశారు. పండుగ వేళ ప్రభుత్వం పంపిన ఈ కానుక పట్ల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు ఈ పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ (వీ=హా) శ్రీనివాస్, వీూణూ కిషన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, ఉపసర్పంచ్ మచ్చ రమేష్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మహమ్మద్ ఫిరోజ్, గారే కళ్యాణి విష్ణు, మస్జిద్ సదర్ సాబ్ మహమ్మద్ హుస్సేన్, నాయబ్ సదర్ ఇక్బాల్, కమిటీ సభ్యులు షకీల్, రఫీ, చోటు తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు



# కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా కోళ్ల వెంకటేష్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దళిత ఉద్యమ నేత, విద్యావంతుడు అందరితో కలిసిపోయే మనస్తత్వం కలిగిన కోళ్ల వెంకటేష్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా అవకాశం దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పోరాటాల యోధుడు మందకృష్ణ మాదిగ కుడి భుజంగా ఆయన దాదాపు రెండున్నర దశాబ్దాలు సుదీర్ఘ కాలంగా పనిచేసి రాజకీయాల వైపు మొగ్గు చూపారు. గతంలో బిఆర్ఎస్ లో కొంతకాలం పనిచేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ఎలాంటి పదవులకు నోచుకోలేదు. ఆ తర్వాత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయనకు అనతి కాలంలోనే జిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం దక్కడం హర్షనీయం. ఈ సందర్భంగా కోళ్ల వెంకటేష్ కు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించడం పట్ల ఆయన అభిమానులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శుభాభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా ఐ. సత్యారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ. సత్యారెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అరుదైన అవకాశం లభించింది. ఉగాది పండగను పురస్కరించుకొని గురువారం వనపర్తి డిసిసి పూర్తిస్థాయి కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా జిల్లా జనరల్ సెక్రటరీగా ఐ. సత్యారెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి, 21వ వార్డు కౌన్సిలర్ పి. ధనలక్ష్మి, ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఎల్. సతీష్ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యే కు సన్నిహితుడుగా ఉండే పాపయ్య గారి కృష్ణారెడ్డి, తాడిపర్తి మాజీ సర్పంచ్, గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాతి గణేష్ గౌడ్ లు నియమితులయ్యారు.



# పంచాంగ పుస్తకం ఆవిష్కరించిన రావుల

**-పంచాంగ కర్తలకు రావుల ఘన సన్మానం**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ ప్రజల జీవన విశేషాలు తెలిపే పంచాంగం రచించడం అభినందనీయమని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి అన్నారు. పరాభవ నామ ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగ సిద్ధాంతకర్తలు మనోహర్ శర్మ, ఆయన కుమారుడు నాగరాజు శర్మ లు రచించిన పంచాంగ పుస్తకాలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాంగ రచయితలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సౌభాగ్యంగా విలసిల్లాలని మనసారా కోరుకుంటున్నాను ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, పలుస శంకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎండి. గౌస్, నందిమల్ల రమేష్, కిషోర్ కుమార్ రెడ్డి, పార్థసారథి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనాల్లోకి తహసిల్దార్ కార్యాలయాలను తరలించాలి

**-నూతనంగా నిర్మించిన భవనాలను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్





ఉమ్మడి గోపాల్పేట మండలంలోని రేవల్లి, ఏదుల మండల కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన తహసిల్దార్ భవనాలను కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం సందర్శించి త్వరలోనే కార్యాలయాలు షిఫ్ట్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సేవలు అందేలా నూతన కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో ఏదుల తహసిల్దార్ మల్లికార్జున్, రేవల్లి తహసిల్దార్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# లిరిక్ రైస్ మిల్ ఆస్తుల జప్తు





**-చరాస్తుల విలువ సుమారు 6.06 కోట్లు**

**-ప్రభుత్వానికి 31 కోట్లు బకాయి పడ్డట్లు నిర్ధారణ**

**-హైకోర్ట్ ఆదేశాలతో రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చరాస్తుల జప్తు**

**-తహసిల్దార్ రమేష్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి మండలం నాచహల్లి గ్రామ సమీపంలో గల లిరిక్ రైస్ మిల్ కు చెందిన 6.06 కోట్ల విలువైన చరాస్తులను జప్తు చేసినట్లు తహసిల్దార్ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2022-23 రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నిల్వలను తమ ప్రయోజనాల కోసం వినియోగించుకొని ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 1089.288 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మర ఆడించి ప్రభుత్వానికి ఇవ్వగా మిగిలిన ధాన్యం 14076.746 మెట్రిక్ టన్నుల దాన్యం యందు ఉండాల్సి ఉండగా 3563.760 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని తెలిపారు. డిఫాల్ట్ ధాన్యం మీద ఎఫ్ఐఆర్ 163/2024 వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ఆదేశాల ప్రకారం 10310.091 మెట్రిక్ టన్నుల వడ్ల బకాయిలకు 31 కోట్లు చెల్లించకుండా తప్పించుకు తిరుగుతున్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సంబంధిత మిల్లుకు పలుమార్లు నోటీసులు జారీ చేసి బకాయిలను చెల్లించాలని కోరినప్పటికీ వారు బకాయిలను చెల్లించకుండా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. కోర్టులో కేసు ఉందన్న నెపంతో బకాయిలు చెల్లించకుండా సాగదీస్తున్నారని తెలిపారు. రైస్ మిల్లుల బకాయిల విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల మంత్రి బకాయిలను తక్షణమే చెల్లించాలని ఆదేశించినప్పటికీ సంబంధిత మిల్లర్ చెల్లింపులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అందుకు సంబంధిత మిల్లులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ఉపయోగించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో జిల్లా కలెక్టర్ సూచన మేరకు శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి మిల్లును తనిఖీ చేసి జప్తు చేయడం జరిగిందన్నారు.

# క్రికెట్ విజేతలకు నగదు, షీల్డ్‌లు అందజేత







**-మణిగిల్ల విజేతలకు 40 వేలు, చిమన గుంటపల్లి గ్రామ విజేతలకు 25 వేల నగదు అందజేత**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించి స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. ఈ క్రీడా పోటీల్లో వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొనగా శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీలలో పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన జట్టు ప్రథమ స్థానంలో నిలిచి 40 వేల నగదు షీల్డ్ అందుకున్నారు. అలాగే చిమనగుంటపల్లి గ్రామ క్రీడాకారులు రన్నర్ గా నిలిచి 25 వేల నగదు తో పాటు షీల్డ్ అందుకున్నారు. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ లు హాజరై నగదు తో పాటు షీల్డ్ లు అందజేశారు. కార్యక్రమంలో నాగార్జున ఎత్తం చరణ్ సురేష్ గౌడ్ పెద్ద కోటయ్య పాండురావు బాలచంద్రి రఘు, సిరివాడి సురేష్ రాంజీ నాయక్ శివకుమార్ చంద్రకాంత్ భాస్కర్ లక్ష్మయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు కాంగ్రెస్ సర్కార్ రామ్ రామ్.!

**-నాలుగు గంటలు తిరగకముందే నాలుక మడతేసిన కాంగ్రెస్ సర్కార్.**

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విసుర్లు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రాష్ట్రంలో రైతు బీమాకు కాంగ్రెస్ ప్రభుత్వం రామ్ రామ్ పలికిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ ప్రసంగంలో అట్టహాసంగా రైతు బీమాకు ప్రత్యామ్నాయంగా కోటి 15 లక్షల కుటుంబాలకు పేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలకు సంబంధం లేకుండా ఐదు లక్షల జీవిత బీమా ఇస్తామని ప్రకటించిన నాలుగు గంటలు తిరగకముందే నాలుక మడతేసిందని కాంగ్రెస్ సర్కారుపై విసుర్లు విసిరారు. రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు మాత్రమే రైతు బీమా అంటూ లీకులు ఇవ్వడం ప్రభుత్వ నాటకం అన్నారు. తెలంగాణలో ఉన్న తెల్ల రేషన్ కార్డుదారు ల సంఖ్య 1,01,27,655 ఉండగా ఇందులో ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య సుమారు3.25 కోట్లు అని సర్కారు వీరందరికీ ప్రీమియం కట్టి ఐదు లక్షల బీమా వర్తింప చేస్తుందా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టిన సర్కారు, పంటల బోనస్ ఎగ్గొట్టి రైతు భీమా 40 లక్షల మందికి ప్రీమియం కట్టడానికి మొరాయిస్తున్న సర్కారు కోటి పైచిలుకు కుటుంబాలకు ప్రీమియం చెల్లిస్తుందా అని అనుమానం వ్యక్తం చేశారు. రైతు బీమాను పక్కదారి పట్టించేందుకే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పేరుతో నాటకం ఆడుతోందని విమర్శించారు. ఉదయం అందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అన్న సర్కారు సాయంత్రానికి తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎందుకు పెట్టిందని ప్రశ్నించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, రైతు బీమా విషయంలో క్లారిటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.